క్లుప్తంగా

నిరుపేదలే లేబర్ కార్డులకు అర్హులు

ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి



లేబర్ కార్డులు అందజేస్తున్న నాయకులు

చేవెళ్ల: తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ లేబర్ కార్డుకు అర్హులేనని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి, జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు తీసుకోవచ్చని చెప్పారు. సహజమరణం పొందితే రూ.1,30000, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు బీమా పొందవచ్చన్నారు. ఇంట్లో ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.30వేల చొప్పున ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సందీప్‌కుమార్, సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు మక్బుల్, సుధాకర్‌గౌడ్, శివ, శ్రీనివాస్, రాంచందర్, కార్మికులు పాల్గొన్నారు.

సీఐ నవీన్‌కుమార్‌కు సన్మానం



సీఐని సన్మానిస్తున్న రాజావరప్రసాద్

షాద్‌నగర్: విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శిస్తూ జాతీయస్థాయి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న షాద్‌నగర్ పట్టణ సీఐ నవీన్‌కుమార్‌ను ఆదివారం రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ రాజావరప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసు శాఖ పనితీరు జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ ఆకాంక్ష మేరకు పోలీసుశాఖ పని చేస్తుందని తెలిపారు. సీఐ నవీన్‌కుమార్ జాతీయ స్థాయి లో పురస్కారం అందుకోవడం హర్షణీయమన్నారు.

బాధిత కుటుంబానికి పరిహారం



చెక్కులను అందజేస్తున్న నాయకులు

కొత్తూరు: మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్‌లో హెచ్ఆర్ మేనేజర్ వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న వావిన్ పరిశ్రమ కార్మికుడు సురేష్ కుటుంబానికి పరిశ్రమ నిర్వాహకులు రూ.12 లక్షల పరిహారం ప్రకటించారు. ఆదివారం పరిశ్రమ నిర్వాహకులు మృతుడి తల్లి, తండ్రి పేరుపై రూ.6 లక్షల చొప్పున రెండు చెక్కులను స్థానిక నాయకులకు అందజేశారు. అనంతరం వారు మృతుడి ఇంటికి వెళ్లి పరిహారం చెక్కులను అందజేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు నా యకులు, పరిశ్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, నాయకులు దేవేందర్‌యాదవ్, రాజేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న పత్యానాయక్

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన జజ్యాల సరోజమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నుంచి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.30 వేలు మంజూరయ్యాయి. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సరోజమ్మకు ఆ చెక్కును జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు చుక్క నిరంజన్‌గౌడ్, తల్లోజు రామకృష్ణ, సయ్యద్ ఖలీల్, విజయ్‌రెడ్డి, రమేశ్, వడ్డె వెంకటేశ్, భాస్కర్, శివకుమార్, ప్రసాద్, ఆనంద్, శ్రీను, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన జంగయ్య (54) అనారోగ్యానికిగురై ఆదివారం మృతిచెందాడు. సర్పంచ్ సంగీత శ్రీనివాస్‌యాదవ్ మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 3,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆమెవెంట రవి, తిరుపతి, రమేష్, శ్రీకాంత్, పెంటయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్త

- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- దుకాణదారులు నిబంధనలు పాటించాలి
- మండల వ్యవసాయ అధికారి వెంకటేశం



షాబాద్: ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వివిధ రకాల విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు జాగ్రత్త వహించాలని షాబాద్ మండల వ్యవసాయ అధికారి వెంకటేశం సూచించారు. విత్తనాలు, ఎరువులు, కొనుగోళ్లలో తగిన అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. విత్తనాల కొనుగోలు సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దుకాణదారులు పాటించాల్సిన నిబంధనలు వివరించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కంటే ముందు నుంచే రైతుల సమావేశాల్లో విత్తన ఎంపిక కొనుగోలులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తున్నారు. విత్తన విక్రేతల దుకాణాలపై నిఘా ఉంచాం. ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులు పరిశీలిస్తున్నారు. విక్రేతలతో మాట్లాడి నిబంధనలు కచ్చితంగా పాటించాలని తేడాలు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- విత్తనాలు కొనేటప్పుడు దుకాణం నుంచి బిల్లు తీసుకొని భద్రపర్చుకోవాలి.
- వ్యవసాయ అనుమతి పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలి



విక్రయానికి సిద్ధంగా ఉన్న వరి విత్తనాలు, మందులు

- బిల్లులపై విత్తన కంపెనీ నంబర్, తయారీ తేదీ, గడువు తేదీలు ఉన్నాయో లేదో చూసుకోవాలి.
- బిల్లులపై దుకాణం ముద్ర ఉండేలా చూడాలి. విత్తనాల మొలక శాతం, తేమ శాతం కచ్చితంగా దుకాణదారులను అడగాలి.
- విత్తన సంచులు చిరిగినా, రంధ్రాలున్నా, తడిసినా కొనుగోలు చేయొద్దు. విత్తన ప్యాకెట్లు నిల్వ ఉంచినప్పుడు తేమశాతం చూసుకోవాలి.
- విత్తన సంచులపై ప్రామాణికాలు, ఉత్పత్తిదారుల వివరాలు ఉన్నప్పుడే కొనాలి.

దుకాణదారులు పాటించాల్సిన నిబంధనలు..

- దుకాణం ఎదుట ధరల వివరాలు బోర్డుపై పొందుపరచాలి. దుకాణంలో లభించే విత్తనాలు రకాలు ఆధికృత డీలర్ల వివరాలు పేర్కొనాలి.
- దుకాణం లైసెన్స్ వినియోగదారులకు కనిపించేలా ఉండాలి. స్టాక్ రిజిష్టర్లు, విత్తనాల వివరాల బుక్స్ రిజిష్టర్ నిర్వహించాలి.
- విత్తనాలు, ఎరువుల విక్రయాలు, కంపెనీల పూర్తి వివరాలన్నీ నిత్యం వ్యవసాయశాఖకు తెలపాలి.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



కమాన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబ కాలనీలోని పోచమ్మ దేవాలయానికి సంబంధించిన కమాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన తోరణం, పోతురాజు, నాగుల విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భక్తిభావాన్ని పెంపొందించుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. దైవచింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. అనంతరం కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ లతాశ్రీ, శ్రీశైలంగౌడ్, పినపాక ప్రభాకర్ శ్రీశైలంగౌడ్, చంద్రయ్య, ఆంజనేయులుగౌడ్, వెంకటయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తి కలిగియుండాలి

కొందుర్గు: ప్రతిఒక్కరూ దైవచింతన కలిగియుండాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మండలంలోని బైరంపల్లిలో ఆదివారం బీరప్ప ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కాంగ్రెస్ నేత శంకర్, బీజేపీ నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిన ముదిరాజ్‌లు



ర్యాలీగా బయలుదేరిన ముదిరాజ్ సంఘం నేతలు

కొత్తూరు: షాద్‌నగర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన బహుజనుల వీరుడు పండగ సాయన్న విగ్రహావిష్కరణకు మండలం నుంచి అధిక సంఖ్యలో ముదిరాజులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎస్‌బీపల్లి సర్పంచ్ ప్రభాకర్, సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... తమ హక్కుల సాధనకు ముదిరాజ్‌లు ఐక్యంగా మెలగాలన్నారు. జనాభా పరంగా అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ రిజర్వేషన్లు లేక అన్ని రంగాల్లో అన్యాయానికి గురవుతున్నట్లు వివరించారు. రాజకీయ, ఉద్యోగ రంగాల్లో రాణించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, అంజయ్య, దేవేందర్, నందు, రాజు, నర్సింహా, శ్రీకాంత్, మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా హనుమాన్ జయంతి



పూజలు నిర్వహిస్తున్న బజరంగ్‌దళ్ సభ్యులు

కొత్తూరు: మండలకేంద్రంలో ఆదివారం బజరంగ్‌దళ్ సంఘం సభ్యులు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌గౌడ్, నరేష్‌చారి, సాయిఅరుణ్, రాజేందర్, గణేశ్, హర్షయాదవ్, శ్రీకాంత్, విశాల్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తె, మెట్టెల అందజేత



పుస్తె, మెట్టెలను అందజేస్తున్న పద్మ దంపతులు

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లిలోని నిరుపేద కుటుంబానికి చెందిన గంజాయి చెన్నయ్య కుమారుడు ప్రవీణ్‌కుమార్ వివాహానికి సర్పంచ్ బసిరెడ్డి పద్మ, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్‌రెడ్డి దంపతులు ఆదివారం పుస్తె, మెట్టెలను అందజేశారు. నిరుపేదల ను ఆదుకునేందుకు తాము ఎల్లప్పుడు ముందుంటామని సర్పంచ్ పద్మ అన్నారు. కార్యక్రమంలో జగదీశ్‌రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవాలు..

ఆమనగల్లు: మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మ య్య, మాజీ ఎంపీటీసీ నర్సమ్మ, నాయకులు రమేశ్‌గౌడ్, యాదయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

ఆమనగల్లు: మాడ్గుల మండలం అందుగులలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ఆంజనేయస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ జయలక్ష్మి రాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యకు పరిష్కార'మార్గం'

చందా సొమ్ముతో రోడ్డు నిర్మాణం



రోడ్డుకు మట్టి పోసుకుంటున్న తండావాసులు

దౌల్తాబాద్: 'తమ గ్రామానికి రోడ్డు వేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఏళ్ల తరబడి వేడుకున్నాం. అయినా ఎవరూ పట్టించుకోలేదు. ఇక లాభం లేదని చందాలు వేసుకొని మట్టి రోడ్డును నిర్మించుకుంటున్నాం' అని గ్రామస్తులు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండలం సుల్తాన్‌పూర్‌తండాకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదు. కనీసం ద్విచక్రవాహనం కూడా వెళ్లలేని దుస్థితి. వర్షాకాలం వచ్చిందంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీంతో గ్రామస్తులంతా ఏకమై చందాలు వేసుకుని రూ. 3 లక్షలు జమ చేశారు. ఆదివారం ట్రాక్టర్లు, జేసీబీలతో మట్టి రోడ్డును నిర్మించు కున్నారు. ఇక వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామస్తుల చొరవను పలు పలువురు అభినందించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మొయినాబాద్: ఇరవై ఏళ్ల క్రితం ఒకే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక్కచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చేవెళ్ల మండలంలోని ఊరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–03 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు మండల పరిధిలోని ఓ ఫాంహౌస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ స్థాయిల్లో స్థిరపడి వారిని అభినందించారు. అనంతరం నాటి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు.

మార్షల్‌ఆర్ట్స్‌తో క్రమశిక్షణ



సర్టిఫికెట్లు ప్రదానం చేసిన ఎంపీటీసీ, నిర్వాహకులు

కొత్తూరు: మార్షల్‌ఆర్ట్స్ నేర్చుకునే విద్యార్థుల్లో చక్కని క్రమశిక్షణ అలవడుతోందని కొత్తూరు మాజీ ఎంపీటీసీ దేవేందర్‌యాదవ్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం బోధివర్మ కుంగ్‌ఫూ నిర్వాహకులు విద్యార్థులకు నిర్వహించిన బెల్ట్‌గ్రేడింగ్ పోటీల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు స్పైరింగ్, కటాస్‌తో పాటు పలు విన్యాసాలను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి ఆయన బహుమతులు, బెల్టులు ప్రదానం చేశారు. అనంతరం దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్‌లో రాణించే విద్యార్థులు భవిష్యత్తులో పోలీసు, ఆర్మీతో పాటు పలు రంగాల్లో సులువుగా ఉపాధి పొందేందుకు అవకాశం ఉందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులకు పలు విధాలుగా సహకారం అందిస్తున్నట్లు వివరించారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కుంగ్‌ఫూ చీఫ్ ఇన్‌స్పెక్టర్ నరిసింహా , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

షాద్‌నగర్: మండలంలోని దూసకల్‌లో నూతనంగా నిర్మించిన గణపతి, పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గణపతి, పార్వతీ, శివుడు, అభయాంజనేయస్వామి, నవగ్రహ, నందీశ్వర స్వామి విగ్రహాలతో పాటు, ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. గత నాలుగు రోజులుగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి , సర్పంచ్ మురళీధర్‌రెడ్డిలు, గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో నిర్వహించిన చండీహోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ రాజావరప్రసాద్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిథులను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, విశ్వం, నవీన్‌రెడ్డి, నారాయణరెడ్డి, శివశంకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రకాశ్‌గౌడ్, మిథున్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మృత్యుపాశాలు.. విద్యుత్ తీగలు



నర్సప్పగూడ శివారులో కిందకు వేలాడుతున్న కరెంట్ తీగలు



అంతిరెడ్డిగూడ శివారులో చేతికి అందేలా వేలాడుతున్న విద్యుత్ తీగలు

పట్టించుకోని అధికారులు

నందిగామ: కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉంది. అయినా సంబంధిత అధికారులు నిమ్మకునీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతోందనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి ప్రకారం.. మండలంలోని అంతిరెడ్డిగూడ నుంచి జంగోనిగూడకు వెళ్లే రోడ్డు పక్కన వ్యవసాయ భూమిలో విద్యుత్ తీగలు గత ఏడాదిగా కిందకు వేలాడుతున్నాయి. దీంతో పాటు నర్సప్పగూడ శివారులోని చేగూరు రోడ్డుకు సమీపంలో సైతం చేతికి అందేలా వేలాడుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని పలుమార్లు అధికారులకు, విద్యుత్ సిబ్బందికి విన్నవించుకున్నా ఎలాంటి ఫలితం లేదని రైతులు వాపోతున్నారు. అసలే వర్షాకాలం ప్రారంభమయ్యే సమయం, దుక్కులు దున్ని పంటల సాగుకు సిద్ధం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ట్రాక్టర్లతో పొలాలను దున్నాలంటే విద్యుత్ తీగలు అడ్డువస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకముందే విద్యుత్ తీగలను సరిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రాబోయేది ప్రజా ప్రభుత్వమే

కాంగ్రెస్ నాయకుడు వీరేష్



పాదయాత్రలో పాల్గొన్న భాస్కర్‌గౌడ్

కేశంపేట: రాష్ట్రంలో, దేశంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్ అన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కొందుర్గు మండలంలో నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పీపుల్స్‌మార్చ్ పాదయాత్రకు మండలం నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా హాజరయ్యారని అన్నారు. పాదయాత్రలో ప్రజావ్యతిరేకత స్పష్టంగా కన్పిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వివరించారు.

కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్: స్వీట్లు పంచుతున్న కాంగ్రెస్‌నాయకులు

కడ్తాల్: రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆదివారం మండల పరిధిలోని మైసిగండిలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆపార్టీ నేతలు సంబురాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు జవహర్‌లాల్, హీరాసింగ్, రాజునాయక్, తులసీరాం, రమేశ్, సికిందర్ తదితరులు ఉన్నారు.

బీజేపీ పాలనతో ప్రజలు విసుగెత్తారు..

తలకొండపల్లి: కేంద్రంలోని బీజేపీ పాలనతో ప్రజలు విసుగెత్తారని.. మార్పును కోరుకుంటున్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తాజాగా కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవుని పడకల్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి.. ఎంతమంది ఎమ్మెల్యేలు గెలిస్తే అన్ని కొబ్బరికాయలు కొడుతానని ప్రభాకర్‌రెడ్డి గతంలో మొక్కుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ 136 మంది ఎమ్మెల్యేలతో విజయ దుందుంభి మోగించింది. దీంతో ప్రభాకర్‌రెడ్డితో, సర్పంచ్ శ్రీశైలం 136 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా, మాజీ ఎంపీటీసీ రాములు, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి అజీం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు విష్ణు, సర్పంచ్ శ్రీశైలం, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బీరప్ప బోనాలు



యాచారం: మండల పరిధిలోని గునుగల్ గ్రామంలో బీరప్ప బోనాలు ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగాయి. గొల్లకురుమలు గ్రామంలో నూతనంగా బీరప్ప దేవాలయాన్ని నిర్మించుకున్నారు. బోనాల సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. సాయంత్రం బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి మొక్కులు తీర్చుకోనున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.